రకంగా వాటి ముఖం చూపిస్తాయి. వెన్నెట్లో తెల్లటి చారలతో, ఊదారంగు ఎరువుచొక్కా వేసుకున్నట్టు కనుపిస్తాయి. వాటి రక్తం కాదు, రక్తిమ ఎప్పుడూ ఎర్రగా ఉండదు; పేలి పాలి వ్యాలి రకరకాలుగా ఆ పువ్వు ఆకర్షిస్తుంది. దానిలో ఆకర్షణ వున్నదేకాని, హాయిలేదు. ఆ ఘాటువాసన అంతగా గరళకంఠుడు కూడా భయపెట్టడు

రోజాపువ్వు - రోజాపువ్వులాంటి గాయమే. అంటూ అట్లా ఎందుకు రాశాను? అని ప్రశ్నించుకుంటూ వెంకట్రావు చరచరా మెట్లు దిగిపోయాడు!

వెంకట్రావు మెట్లు దిగుతుండడం-బుద్ధూ చూచాడేకాని - "ఎక్కడి"కని అడగలేదు. వెంకట్రావు రాస్తున్న కథ పూర్తికాలేదు. ★

(ఇంకా ఉంది)

# చలికాలపు ఉదయం

మూలం: ఎ. ఎస్. పుష్కిన్ | అనుకృతి: శ్రీ శ్రీ

హేమంతం సూర్యకాంతి! ఎంత మంచి దివసం!
ఇంకా నిద్రపోతావేం? ఇది చక్కని ఉదయం!
సఖీ! సుభగముఖీ, చాలు సిగ్గులేని మగత
అవలంత మాను, నిదురకనుల తెరువు సుంత!
ఉత్తర దిగ్గగనం పయి చుక్కలాగ వెలుగుమా!
ఉత్తర దిక్ప్రభాతశిఖ నెదుర్కొనుము ప్రియతమా!
నిన్నరాత్రి (నీకు తెలుసు) సుడిగాలుల కేకలో
పొగమంచుల పొరలుక్రమ్మె ఆకాశపు రేకుల్లో
పచ్చని ఒక మచ్చలాగ చందమామ చల్లగా
భయపెట్టే మబ్బుల్లో ప్రయాణించె మెల్లగా
పరితాపపు ప్రతిమలాగ ప్రాణ సఖీ నీవు
కూర్చున్నావపుడు, ఇపుడో? కిటికీ తెరిచి చూడు.
నీలినీలి నింగికింద రంగు తివాసీ వలెనే
నీరెండలలో మిలమిలలాడి సొగసులాడి మంచు
నిద్రిస్తున్నది: నల్లని వస్తువన్నదే లేదు
చెట్లు మాత్రమే నల్లగ కాస్తకాస్త కనిపించును,
పొగమంచుల మడతలలో ఆకుపచ్చ సరుగుచెట్లు
అల్లవిగో! మంచుకింద నది కంటున్నది కలలు
ప్రాణసఖీ గుర్రాన్ని బండినీ పిలిపిస్తే
మరీ మంచదనుకుంటా ప్రయాణానికిదే అదను.
పదపోదాం ప్రణయినీ ఉషఃకాల హిమానీ మృదు
పథాలలో నీవు నేను, గుర్రపు డెక్కల చప్పుడు
వింటూ, బండీ గంటలువింటూ పోదాం పదపద.
ఎవరులేని ఎవరురాని పొలాలలో తిరుగుదాం
ఆకురాలి శూన్యమైన అరణ్యాల కరుగుదాం
నాకెంతో సుఖమిచ్చే నదిఒడ్డుకు కదలుదాం.

—("సోవియట్ భూమి" నుండి.)